దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, మే 16 : ప్రతిఒక్కరూ దోమల నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శుక్రవారం జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏడీఎస్ దోమ వల్ల డెంగీ వ్యాప్తి చెందుతుందని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ డెంగీ లక్షణాలు, చికిత్స విధానాలను వివరించారు.

నారాయణపేటటౌన్ : అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రగతి సాధించాలి

నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వైద్యఆరోగ్యశాఖపై ఆమె సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రాబోయే వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత, నీటి ద్వారా ప్రభలే వ్యాధులను తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. జాతీయ కార్యక్రమాలైన క్షయ, లెప్రసీ, మలేరియా, ఎన్‌సీడీ వంటి వ్యాధులు నివారించడానికి లక్ష్యాలకు తగ్గట్టుగా ప్రగతి సాధించే విధంగా ప్రతి ప్రొగ్రాం అధికారి దృష్టి సారించాలన్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లలపై దృష్టి సారించి వారి ఆరోగ్య స్థితిలో మెరుగు పరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రొగ్రాం అధికారులు సుదేష్ణ, అనూష, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నిత్యం నూతనంగా వెళ్లాలి

నారాయణపేటరూరల్, మే 16 : ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లి, నేటి శిక్షణ కార్యక్రమాలు రాబోయే విద్యాసంవత్సరంలో ప్రతిబింబించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం పేట జిల్లా కేంద్రంలోని బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుతో గుణాత్మక విద్యలో సమూల మార్పులు తెచ్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మోహన్, పేట సీఐ శివశంకర్, మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, డీఈవో గోవిందరాజులు, కోర్స్ కోఆర్డినేటర్ సిరాజుద్దీన్, సీఎంవో రాజేంద్రకుమార్, ఏఎంవో విద్యాసాగర్, ఎంఈవో బాలాజీ, బాలకిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

క్రికెట్ ఆడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 16 : చదువుతోపాటు క్రీడల్లో యువత రాణించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాయ్స్ కళాశాల మైదానంలో జాంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాంద్ర ప్రీమియర్ లీగ్ (జేపీఎల్ – 3) క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానం అభివృద్ధితో పాటు తెలంగాణలోనే మొట్ట మొదటిసారిగా రూ.12కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేశామన్నారు. జేపీఎల్ – 3 క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా కొనసాగుతుంది. మొదటి రోజు వివేకానంద, వారియర్స్, నైట్‌రైడర్స్, డ్రీం ఎలెవెన్, వక్రతుండ, లోకల్ గైస్, జాంద్ర టైటాన్స్, స్వామి వివేకానంద, వక్రతుండ టీమ్స్ గెలుపొందాయి. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ వెంకన్న, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, నరేందర్, వేదావత్, పవన్‌కుమార్, మల్లేశ్, అనిల్‌కుమార్, సాయికుమార్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, మే 16 : మండలంలోని అన్నాసాగర్‌కు చెందిన కుర్వ ఆంజనేయులు అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి ఆంజనేయులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఆల శ్రీకాంత్‌రెడ్డి, ఖాజ, శేఖర్, షాకీర్ ఉన్నారు.

ప్రజా సమస్యలపై శ్రద్ధలేదు

నారాయణపేట, మే 16 : అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై లేదని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నందూనామాజీ శుక్రవారం ప్రకటనలో విమర్శించారు. తెలంగాణలో రైతులు, విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క రైతులు, మరోపక్క విద్యార్థులు అల్లాడుతుంటే ప్రభుత్వం మాత్రం అందాల పోటీలపై ఆరాటం చూపుతుందన్నారు. అందాల పోటీలకు బీజేపీ వ్యతిరేకం కాదని, ఆ పోటీలతో పాటు రైతులను, విద్యార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kammari Lakshmi W/o Kammari Krushnaiah, age 20 years, Occ: Business, R/o H.No.2-50, Kotakonda Village, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open plot No.109, 110, 111 admeasuring 399.99 Sq. Yrds out of Sy.No.36/A/2/7AA, 36/A/2/5A, 36/A/2/1, 36/A/2/7A, 36/A/2/5/A, 36/A/2/4, 36/A,2/3, 36/A/2/7E, 36/A/2/5E,36/A/2/2 situated at Utkoor Mandal, Pagidimari Grampanchayath, Venkatapur Sivar, Narayanpet Dist. which is bounded as under: **East:** 20".00 Wide Road, **West:** Plot NO.136, 137 &138, **North:** Plot No.110, 111, 112, **South:** 30".00 Wide Road & Plot NO.109, 110.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION No.390 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabubnagar1 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ...DISPUTANT
AND
G.Bharath Kumar & Others
....OPPONENTS No:1 to 7

NOTICE

1. G.Bharath Kumar, S/o. G.Narsimulu, Age:33 Years, Occ:Bharti Airtel Ltd. Sales Executive, R/o. H.No.5-81,Bandmeedipally,Mahabubnagar Dist. Pin:509001. Ph:9032476143.

2.G.Dharmabai,W/o.K.Rajender Jee, Age:39 Years, Occ:TSRTC Conductor at Mahabubnagar Depo, Emp:152591,R/o:H.No:2-71,Hanwada, Mahabubnagar Pin:509334, Dist,Ph:7382828846.

3.Mirza Rafathullah,S/o:Shakir Hussain Baig, Age:32 Years,Occ:Bharti Airtel Ltd, Sales Executive R/o:H.No:5-149A,Gaffar Street, Osmania College Road, Pin:518001, Kurnool Dist. Ph:9100011947.

4.P.Suresh, S/o. P.Srinivasulu, Age: 34 Years, Occ:Bharti Airtel Ltd., Sales Executive, R/o:H.No:4-112,Old Bazar,Ward-3,Wanaparthy Dist. Pin:509103. 9059592559.

5.K.Rakesh Kumar,S/o.K.Bugganna, Age:29 Years Occ:IT Returns Surety,R/o: H.No:5-80/2, Chandapur, Ankilla,Koilkonda,Mahabubnagar Dist. Pin:509371 9160555553.

6.C.Padmini,W/o:C.Raghavender Rao, Age: 39 Years, Occ: Chit Pledge FMNT02T-36, R/o: H.No: 2-25/1,Yedira,Mahabubnagar Dist. Pin:509001, Ph: 955028828.

7. Swarupa Bai, W/o. P.Srinivasulu, Age: 28 Years, Occ:Chit Lien KHM07T18P-7, R/o. H.No:2-12, Narsurlabad,Jadcherla,Mahabubnagar Dist. Pin:509001. ...OPPONENTS No: 1 to 7

1.Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **24-05-2025** for your appearance. You are hereby directed to appear before the above Registrar on said date at 11.00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
Sd/- MOHAMMED.AVEZ, Advocate
H.No. 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR (Cell:9848234978)
Date: 13-05-2025

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION No.394 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD) PVT., LTD., Mahabubnagar 2 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ...DISPUTANT
AND
Sindam Mallesh & Others
...OPPONENTS No: 1 to 5

NOTICE

1. S.Mallesh, S/o. Balaiah, Age: 40 Years, Occ:Secondary Grade Teacher at Nandigama, Emp:176006,R/o:H.No:2-32,Yedira, Mahabubnagar Dist..Pin:509001,Ph:99487331081

2.K.Mohan Kumar, S/o. K.Venkat Swamy, Age:40 Years, Occ:Secondary Grade Teacher at MPPS Pedda Gundla Tanda, Emp:1754869, R/o:H.No: 7-35/1, Manganoor, Bijinapally, Nagarkurnool Dist. Pin: 509203, Ph:9000484345.

3. B.Rampal, S/o. B.Balaiah, Age: 47 Years, Occ:Agriculture Officer at Koilkonda, Emp:1732864, R/o:H.No:MIG-II-114, Housing Board Colony, Mahabubnagar Dist. Pin:509001, Ph:7288894898.

4. M.Chandra Shekar, S/o.M.Mannem. Age:41 Years, Occ:Fireman at Fire Station Kalwakurthy, Emp:2599218,R/o:H.No:3-70,Yedira, Mahabubnagar Dist.Pin:509001, Ph:9000249301

5. P.Krishna Yadav, S/o. P.Bheemanna, Age: 43 Years, Occ: Police Constable Emp:1756943, R/o: H.No.16-1-138, Chinnadharpally, Mahabubnagar Dist. Pin:509334, Ph:9494494774.
...OPPONENTS No: 1 to 5

1.Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **24-05-2025** for your appearance. You are hereby directed to appear before the above Registrar on said date at 11.00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
Sd/- MOHAMMED.AVEZ, Advocate
H.No. 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR (Cell:9848234978)
Date: 13-05-2025

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **ABDUL ANWAR PASHA** S/o **ABDUL AZIZ MIYA,** Occ: Army Soldier, R/o, H.No: 3-40, Udandapur (V), Jadcherla Mandal, Mahabubnagar Dist., T.S., India. I above named Indi is hereby submitted that my mother name and date of birth was erroneously mentioned in my service documents as **GOUSYA BHEGHAM** instead of **GOUSIA BEGAM** and Date of Birth as **06-02-1962** instead of **01-01-1963** as per Aadhaar card & Pan card.

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

డెంగీ నివారణకు కృషి చేద్దాం

ఊట్కూర్, మే 16 : జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఊట్కూర్ మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, దానీ సామాజిక బాధ్యతగా గుర్తించాలని వైద్య సిబ్బంది, గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యురాలు సంతోషి మాట్లాడుతూ దోమ కాటువల్ల డెంగీ వస్తుందన్నారు. నివారణలో భాగంగా ప్రతిఒక్కరూ సాయంత్రం పూట దోమ తెరలు వాడాలని, దోమ కాటుకు గురికాకుండా శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీలు డాక్టర్ భవానీ, నర్సింగమ్మ, సూపర్‌వైజర్ నర్సింహులు, ఏఎన్ఎంలు గోవిందమ్మ, సుజాత, కవిత, మహేశ్వరి పాల్గొన్నారు.

మరికల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఊట్కూర్‌లో అవగాహన ర్యాలీ చేపట్టిన వైద్య సిబ్బంది

వరకు డెంగీ నివారణ ర్యాలీ చేపట్టారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో డెంగీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల వైద్యాధికారి నాగజ్యోతి, అప్రోజ్, డాక్టర్ రాణి తేజశ్విని సూపర్‌వైజర్ యాదమ్మ, మునావత్ అలీ, వెంకటేశ్ గౌడ్, రాఘవేంద్రర్, ఎల్‌టీ గోపాల కృష్ణ, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు ఉన్నారు.

మాగనూర్, మరికల్ మండలాల్లో..

మాగనూర్/మరికల్, మే 16 : డెంగీ వ్యాధిని తరమికోడద్దామని డాక్టర్లు నాగజ్యోతి, అప్రోజ్ అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మాగనూర్ ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- జడ్చర్ల ఎంఈవో మంజులా దేవి

జడ్చర్లటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో మంజులాదేవి

జడ్చర్ల/జడ్చర్లటౌన్, మే 16: తల్లిదండ్రులు తమతమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో మంజులాదేవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని కావేరమ్మపేట కూడలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారుల తల్లిదండ్రులతో ఆమె సమావేశాన్ని నిర్వహించి మా ట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి మెరుగైన విద్యను అందించడంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకా లు, నోట్‌పుస్తకాలు, రెండు జతల యూనిఫాం లు, మధ్యాహ్నభోజనాన్ని అందిస్తుందన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమప్రతిభను కనబరచి మంచిమార్కులు, ర్యాంకులు సాధించినట్లు గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌చారి, ఉపాధ్యాయులు వర్ష, పద్మ, సీఆర్‌పీలు డేవిడ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, మే 16 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నామని మండలంలోని మందిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పాఠశాల సిబ్బందితో కలిసి మందిపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు పాల్గొన్నారు.

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

- ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, మే 16 : మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసే గొలుసుకట్టు వ్యాపారాలు ప్రస్థుతం పెరిగిపోయాయన్నారు. నిత్యవసర వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు తదితర వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకే వైల్స్ డౌన్‌లోడ్ చేయరాదన్నారు. మోసపూరిత ప్రకటనలు, ఆర్థిక మోసాలపై సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలియజేశారు.

జడ్చర్లలో డ్రైనేజీల పరిశీలన

కాలనీలలో పర్యటిస్తున్న చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల, మే 16 : జడ్చర్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి డ్రైనేజీలను పరిశీలించారు. వర్షాకాలం రాబోతుండడంతో పట్టణంలోని వార్డుల్లో ఉన్న అన్ని డ్రైనేజీలను శుభ్రం చేసేందుకు సోమవారం నుంచి పనులు చేపట్టనున్నారు. అందుకు సంబంధించి పట్టణంలోని ప్రధాన కాలువలతోపాటు కాలనీల్లోని డ్రైనేజీల్లో ఉన్న చెత్తాచెదారం, పేరుకుపోయిన మట్టి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టి అన్ని డ్రైనేజీలను నీట్‌గా ఉంచేందుకు కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. పట్టణంలోని 4, 9,10,15,17, 20వ వార్డుల్లోని మురుగుకాలువలను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, చైతన్యచౌహాన్, దేవా, కృష్ణారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరికల్, మే 16 : గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై రాము కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్(శ్రీకాంత్)(26), మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం ఉద్యాల్ గ్రామానికి చెందిన శివారెడ్డిలు వేర్వేరుగా తమ బైక్‌లపై మరికల్ గ్రామ శివారు నుంచి గ్రామానికి వస్తుండగా మహబూబ్‌నగర్ నుంచి ఆత్మకూరుకు వెళ్తున్న కారు బైక్‌లను ఢీకొన్నది. దీంతో శ్రీనివాస్, శివారెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందగా శివారెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మే 16 : బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్త మొల్గర గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు కొత్త మొల్గర గ్రామానికి చెందిన పొల్కం నాగన్న(55) వ్యవసాయ పొలం నుంచి ఇంటికి వస్తుండగా భూత్పూర్ నుంచి వెళ్తున్న పాతమొల్గర గ్రామానికి చెందిన జవాజీ గంగాధర్‌గౌడ్ తన బైక్ వేగంగా అజాగ్రత్తగా వచ్చి నాగన్నను ఢీకొట్టాడు. దీంతో నాగన్న తలకు బలమైన గాయాలయ్యాలు కాగా నాగన్నను వెంటనే జిల్లా దవాఖానకు తరలించగా, అక్కడ వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించాగ అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

మహ్మదాబాద్, మే 16 : ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని మొకర్లబాద్ గేట్ సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు గండీడ్ మండలం ఆశిరెడ్డిపల్లికి చెందిన డబ్బుల చెన్నారెడ్డి తన కూతురు కవితతో కలిసి బైక్‌పై మహబూబ్‌నగర్ వెళ్తుండగా మొకర్లబాద్ సమీపంలో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. దీంతో ఇద్దరి తలలకు, చేతులకు గాయాలయ్యాయి. 108 వాహనంలో వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి సంక్షేమానికి ప్రార్థన చేయాలి

నారాయణపేట టౌన్, మే 16 : పవిత్ర మక్కాలో ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమానికి ప్రార్థనలు చేయాలని డీసీసీ మాజీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి హజ్ యాత్రికులను కోరారు. శుక్రవారం పట్టణంలోని తఖీ బాబా దర్గా వద్ద హజ్ యాత్రికులను పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్‌తో కలిసి హజ్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సలీం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రషీద్, హజ్ కమిటీ సభ్యులు ముజాహిద్దీన్, రియాజ్, హాసనుద్దీన్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులను సన్మానిస్తున్న శివకుమార్‌రెడ్డి

ఎన్నికల హామీని నెరవేర్చాలి

- ఆటో సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్

ఆటో రథయాత్రకు స్వాగతం పలుకుతున్న ఆటో డ్రైవర్లు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 16 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్ల హామీలను అమలు చేయాలని గత నెల 25వ తేదీన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ప్రారంభించిన ఆటో రథయాత్ర శుక్రవారం పాలమూరుకు చేరుకున్నది. మెట్టుగడ్డ నుంచి ఆటోలు ర్యాలీగా వచ్చి రైల్వేస్టేషన్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరితో జీవితాలు భారంగా మారి 85మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు చేసుకున్నారని, వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ఈనెల 27న హైదరాబాద్‌లో ఆటో ఆకలికేకలు మహాసభకు ఆటో డ్రైవర్లు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ టౌన్ అధ్యక్షుడు నాగేశ్, ఉపాధ్యక్షుడు రాజు, వీరేశ్‌శెట్టి, బాలరాజు, తిరుపతయ్య, చెన్నకేశవులు, కరీం పాల్గొన్నారు.

నీలిచిత్రాలు తీసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి